# పత్రికా ప్రకటన

తేది: 18.01.2023

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ప్రజాకవి, సంఘసంస్కర్త వేమన జయంతి వేడుకలను ఘనంగా చేపట్టారు. గురువారం వర్సిటీ వేమన భవనంలోని వేమన చిత్రపటం మరియు వేమన విగ్రహానికి వర్సిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వర్సిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... ప్రస్తుత సమాజం పాశ్చాత్య ధోరణిలో పడిపోయి చిన్న తరగతుల నుంచి మాధ్యమాలు మారిపోయి బోధనలో కూడా మార్పులు చేసుకుంటున్న నేపథ్యంలో వేమన పద్యాలు సైతం చెప్పలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మన ఇళ్ళల్లో చిన్న పిల్లలకు వేమన లాంటి కవుల గురించి ఆయన పద్యాలను నేర్పించే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మన భాషను మనం మరచిపోతే మన జాతిని పోగొట్టుకున్నట్టు అవుతుందని.. జాతికి సంబంధించిన సంస్కృతీ సంప్రదాయాలు మరుగునపడిపోతే జాతిని నశించిపోయినట్టే అని అన్నారు. కావున ఇది గుర్తెరిగి మనవంతున మనం వేమన పద్యాలను మన ఇంట్లో పిల్లలకు చెప్పడం, నేర్పించడం బాధ్యతగా తీసుకోవాలన్నారు.

రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఒక ప్రజాకవి, సంఘసంస్కర్త లోకంలో ఉన్నటువంటి మత విశ్వాసాలను, కుట్రలు కుత్రంతాలను ఎత్తిచూపిన వేమన గారి జయంతి వేడుకలను రాష్ట్రంలో అధికారికంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల విశ్వవిద్యాలయం పట్ల కృతజ్ఞతలు తెలియస్తున్నట్లు తెలిపారు. వేమన 1652–1730 కాలానికి చెందిన వారని.. ఈయన సత్యసాయి జిల్లా కదిరిలోని కటారుపల్లె గ్రామంలో జన్మించారని చెబుతుంటారని.. ఈయన కటారుపల్లెలో కాదు కర్నూలు... అనంతపురం.. కడపలోని రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేలు ప్రాంతంలో కూడా ఈయన ఉన్నట్లు ఆధారాలు దొరుకుతున్నాయని అన్నారు. వేమన కొండవీటిని పరిపాలించిన రెడ్డి వంశానికి చెందిన వ్యక్తిగా చారిత్రక ఆధారాలున్నాయని.. పెదవేమారెడ్డి, చినవేమారెడ్డి వీరిద్దరు కూడా పరిపాలన చేసేవారని.. అయితే పరిపాలనలో వేమారెడ్డి తన యొక్క భుజస్కంధాలపై ఎక్కువ భారం ఉండేదని ఆధారాలున్నాయని అన్నారు. ఆ తరువాత కాలంలో ఇతను పోకిరీగా చెలామణి అయిపోయి.. వేశ్యాలోలుడై రాజ్యాన్ని పట్టించుకోకుండా పూర్తిగా విశ్వదా అనే ప్రేయసి వలలో పడి రాచకార్యాలు పూర్తిగా వదిలివేశాడని అన్నారు. తదనంతర కాలంలో వేంపల్లె దగ్గర జరుగుతున్నటువంటి తిరునాళ్ళలో మంచాలనాగులు అనే ఇంకో వేశ్యతో పరిచయం ఏర్పరుచుకుని ఈ విశ్వదను కూడా పూర్తిగా వదిలివేశారన్నారు. ఆనాటి రాజ్యం హస్తగతం చేసుకునేందుకు భావిస్తున్నటువంటి పరిస్థితుల్లో తురగరాముడు అనేటువంటి వ్యక్తి ఇతన్ని చంపేస్తే రాజ్యాన్ని హస్తగతం చేసుకోవచ్చున్న కుట్రతో మంచాలనాగుల చేత విషమిచ్చి ఆయన చనిపోయారన్న భావనతో అడవిలో పడేశారని అన్నారు. అభిరాముడని అనే వ్యక్తి విశ్వకర్మ యోగివద్ద విద్యనభ్యసించేందుకు వెళ్తున్న అతను వేమనను చూసి తన విద్యచేత బ్రతికిస్తారన్నారు. వేమన పాత విషయాలన్నీ మరచి విద్య మీద దృష్టి పెట్టి విశ్వకర్మ అభిరాముడికి అందాల్సిన విద్యను వేమన జ్ఞానాన్ని పొందుతారని.. వేమన జనుల మధ్య తిరిగి వర్గవైషమ్యాలు, మూఢ నమ్మకాలు, మత విశ్వాసాలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చిన్న చిన్న పదాలతో సులభంగా పద్య రచన చేశారన్నారు. అభిరాముడు పొందవలసిన జ్ఞానం తనకు అందించిన నేపథ్యంలో తన ప్రేయసి విశ్వదా తరువాత అభిరామ తనకు తాను చెప్పుకున్నట్లు విశ్వదాబిరామ వినుర వేమ అనే మకుటంతో వారికి శాశ్వతత్వం కల్పించారన్నారు.

ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేమన జయంతిని దిగ్విజయంగా పూర్తి చేశారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


emana
52 - 1730 AD)


DRAVIDIAN UNIVERSITY